తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | మంగళవారం
17 డిసెంబర్ 2024
Follow :



## అర్హులైన వారందరికీ ఇల్లు ఇవ్వకపోతే
# ఉద్యమం చేస్తాం

### సిపిఎం మండల కార్యదర్శి డి బాల్‌రెడ్డి

**వీపనగండ్ల,డిసెంబర్ 17(జనం సాక్షి) :** గోవర్ధనగిరి సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ఇల్లు లేని ప్రతి నిరుపేద లకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని గోవర్ధనగిరి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష ను ఉద్దేశించి అన్నారు.రిలే నిరాహార దీక్షలు ప్రారంభం కంటే ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మహిళా నాయకులు పూలదండ వేసి నివాళులర్పించారు. సిపిఎం గోవర్ధనగిరి గ్రామ కమిటీ నాయకులు గ్రామంలో సర్వే చేస్తే గుడిసెలు, రేకులు ఇండ్లలో 47 మంది కుటుంబాలు ఉన్నారు అని తెలిపారు. ఒక ఇంట్లో ఇద్దరు ముగ్గురు అన్నదమ్ములు ఉన్నవారు పెళ్లి చేసుకొని విడివిడిగా కుటుంబాలు జీవిస్తున్న వారు 100 మంది పైగా ఉన్నారన్నారు. ప్రతి గ్రామానికి మొదటి దశలో 100 ఇండ్లు కేటాయిస్తే అర్హులైన వారందరికీ ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు,కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని మోసం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదే పద్ధతిలో చేయకుండా అర్హులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు. ఇల్లు కేటాయింపుల్లో రాజకీయాలకతీతంగా పేదవారిని గుర్తించి ఇవ్వాలన్నారు.ఇవ్వని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులను గుర్తించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎండి మహబూబ్ పాషా, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం కవిత, సిపిఎం గ్రామ కార్యదర్శి బి రవి ప్రసాద్, మాజీ సర్పంచ్ కాంతమ్మ,గ్రామ నాయకులు ఖాజా హుస్సేన్, ఎండి మౌలాలి,శంకర్, కురుమయ్య, రేవతమ్మ, లక్ష్మి, సరోజ,వెంకటమ్మ, బాలీశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

### పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 16 (జనంసాక్షి) :** జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మాంటిసోరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ -2 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిజిపిఎస్సి నిబంధనలు మేరకు పరీక్షా కేంద్రాలలోకి సెల్‌ఫోన్ అనుమతి లేనికార ణంగా నిబంధనలు పాటిస్తూ, కలెక్టర్ పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న నియమాన్ని ఆయన పాటించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష సజావుగా, సక్రమంగా జరిగేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు అభ్యర్థుల ను బయటికి పంపొద్దని ఆదేశించారు. అత్యవ సర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రూప్-II పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకు గాను, రెండో రోజు ఉదయం సెషన్ లో 2,815 మంది హాజరు కాగా, 3040 మంది గైర్హాజరు అయ్యారని 5,855.అభ్యర్థులకు గాను, మధ్యాహ్నం సెషన్ లో 2,809 పరీక్ష రాయిగా, 3046 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. కలెక్టర్ వెంట మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎగ్జామినేషన్ సెంటర్ ఇంచార్జ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు



**సంగారెడ్డిప్రతినిధి, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లాలో 41 పరీక్ష కేంద్రాలలో ఆది సోమవారాలలో నాలుగు సెషన్లలో జరిగిన గ్రూప్2 పరీక్షలు ప్రశాంత వాతావరణం లో జరిగాయి. జిల్లాలో 41 పరీక్ష కేంద్రాలలో 15218 మంది అభ్యర్థులకు గాను మొదటి రోజు మొదటి సెషన్ పరీక్షకు47.4 శాతం మంది అభ్యర్థులు రెండవ సెషన్ పరీక్షకు47.3 శాతం మంది అభ్యర్థులు, సోమవారం జరిగిన సోమవారం ఉదయం జరిగిన మూడవ సెషన్ పరీక్షకు47.3 శాతం మంది అభ్యర్థులు. మధ్యాహ్నం జరిగిన నాలుగవ సెషన్ పరీక్షకు47.3 శాతం మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. జిల్లాలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయి. సోమవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వీరభద్ర నగర్ లోని ఎస్వీ జూనియర్ కళాశాల , నల్సాబ్ గడ్డ లోని సాహితి పాఠశాల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులను, అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు .పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగియడానికి ఏర్పాట్లు చేసిన అధికారులను పోలీసు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలి



### మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్

**పాపన్నపేట, డిసెంబర్ 16(జనంసాక్షి) :** విద్యార్థుల ప్రగతికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం,అబ్లాపూర్,బాచారం గ్రామాల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈసందర్భంగా వివిధ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించారు.మెనూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే మధ్యాహ్న భోజనం నిర్వాహకులు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఇందులో భాగంగా ఏఎంవో సుదర్శనమూర్తి,మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి,పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం మహేశ్వర్ ఆయా పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# నేటి జి.పి కార్మికుల చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

• **బిసి ఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు**

**మాగనూర్, డిసెంబర్ 16, (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయలని డిమాండ్ చేస్తూ నెల 27న సిఐటయు అధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుంజ నూర్ ఆంజనేయులు కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు స్థానంలో రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిపెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో, వెలుతురులో ఉంచడంలో, మంచినీటి సౌకర్యం అందించడంలో ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ పనిచేస్తున్న గ్రామపంచా యతీ కార్మికులకు కనీస వేతనం అందక అనేక ఇబ్బందులకు గురవు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్




విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబర్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హెూదా ఇవ్వాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకువచ్చి కనీస వేతనము 18 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## చదువు, భోజనం పట్ల శ్రద్ధ చూపాలి



• **బికేజిబివి జిల్లా అధికారి పద్మ నళిని**

**మాగనూర్ డిసెంబర్ 16 (జనంసాక్షి) :** విద్యార్థుల చదువు, భోజనం పట్ల ఉపాద్యాయులు శ్రద్ధ చూపాలని కేజిబివి జిల్లా అధికారి పద్మ నళిని సూచించారు. సోమవారం ఎంఈఓ అనిల్ గౌడ్‌తో కలిసి మాగనూర్ కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. కూరగాయలు, వంట దినుసులు, స్టాక్ రూంతో పాటు తరగతి గది బోధన పరిశీలించారు. వారు మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో ప్రభుత్వం సీరి యస్‌గా ఉందన్నారు. ఎలాంటి పొరపాట్లు జరిగినా బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. విద్యార్థుల భోజనంలో కొత్త మెనును తప్పక పాటించాలన్నారు. మేను ప్రకారం టిఫిన్, లంచ్, డిన్నర్ స్నాక్స్ ఇవ్వాలని సూచించారు. అలాగే విద్యార్థుల చదువు విషయం లోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ అన్నారు.

## టీచర్ ఉద్యోగం పొందిన నాగేశ్వర్‌ను సన్మానించిన రైతులు



**మాగనూర్, డిసెంబర్ 16, (జనంసాక్షి):** రైతు బిడ్డగా పేరుగాంచి 2024 డీఎస్సిలో ఎస్‌జిటి స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ గా ఎంపికయిన మందిపాల్ గ్రామానికి చెందిన యాంకే నాగేశ్వర్‌ను సోమవారం మండలంలోని కోల్పూర్ లిఫ్ట్ ఇరిగేషన్ దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులు స్వామి గౌడ్ ఆధ్వర్యంలో కొల్పూర్, మందిపల్లి, పర్మన్దొడ్డి, గజరందొడ్డి, అడవి సత్యరం గ్రామానికి చెందిన రైతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులు స్వామి గౌడ్ మాట్లాడుతూ యాంకే నాగేశ్వర్ గత కొన్ని సంవత్సారాలుగా మన మద్యలో రైతు బిడ్డ గా ఉంటూ ప్రభుత్వ ఉద్యోగం సంపాధించినందుకు రైతు బిడ్డగా చాలా సంతోషి స్తున్నాను అన్నారు. అలాగే భవిష్యత్తులో నాగేశ్వర్‌ను ఆదర్శంగా తీసుకొని మన రైతుల బిడ్డలు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని వారిని కూడా కుల మతాలకు అతీతంగా అన్ని విధాలుగా సహాయంగా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా టీచర్ హుసేనప్ప మాట్లాడుతూ గతంలో నాగే శ్వర్ రైతు బిడ్డగా ఉంటూ రైతుల కోసం మండలంలో అనేక సమస్యలతో పోరాడి ఈరోజు ఒక రైతు బిడ్డ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం ఎందరికో ఆదర్శం అని అన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

• **బిజెపి కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు గొర్లిల్లా శివలింగం.**

**సదాశివపేట, డిసెంబర్ 16, (జనంసాక్షి)** :గ్రామాలలో, పట్టణాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని బిజెపి కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుడు గొర్లిల్లా శివలింగం అన్నారు. సోమవారం వెల్నెస్ హాస్పిటల్ సహకారంతో కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు శివలింగం ఆధ్వర్యంలో పట్టణంలోని 16వ వార్డులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ వార్డ్ ఇంచార్జ్ శివలింగం మాట్లాడుతూ సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశామని అన్నారు. వెల్నెస్ హాస్పిటల్ వారు



గర్భిణీలకు ఆడపిల్ల పుడితే ఉచితంగా డెలివరీ చేయడం జరుగుతుందని, మగ పిల్లవాడు పుడితే నార్మల్ డెలివరీకి రూ. 10,000, సిజరిన్‌కు రూ.30 వేల రూపాయల ప్యాకేజీతో డెలివరీలు చేస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, నాయకులు విష్ణువర్ధన్, రాములు, మార్కెటింగ్ మేనేజర్ శివరామకృష్ణ, డాక్టర్ పవిత్ర, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 2 పరీక్షలు

**నారాయణపేట జిల్లా బ్యూరో,(జనంసాక్షి) :**నారాయణ పేట జిల్లా కేంద్రంలో గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.రెండో రోజు సోమవారం జరుగుతున్న గ్రూప్ -2 పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి వెళ్లిన ఆమె రెండో రోజు పరీక్షకు ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారని అడిగారు.అయితే ఆదివారం నాటి పరీక్ష కంటే సోమవారం జరిగే పరీక్షకు చాలా మంది అభ్యర్థులు గైర్హాజర్ అయినట్లు అక్కడి అధికారి కలెక్టర్ కు తెలిపారు. సోమవారం కేవలం 41 శాతమే హాజరు ఉందని చెప్పారు. బయోమెట్రిక్ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్



తరగతి గదులకు వెళ్లి పరీక్షా తీరును పరిశీలించా రు. అభ్యర్థులకు అన్ని రకాల వసతులను కల్పించాలని అధికారులకు సూచించారు. కాగా పరీక్షలకు రెండో రోజు ఎస్పి యోగేష్ గౌతం ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అధైర్య పడొద్దు అండగా నేనుంటా



• **ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

**ఉర్కొండ డిసెంబర్ 16 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో రాచాలపల్లి కాల్య తండా కి చెందిన లక్ష్మణ్ నాయక్ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. బిజెపి నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బి జె పి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రవినాయక్, దేవేందర్ నాయక్, కిషన్ నాయక్, రమేష్ నాయక్, దాసు నాయక్, శివా నాయక్, ప్రయా తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి డిఎన్ఆర్ ఆర్థిక సహాయం



**ఊర్కొండ, డిసెంబర్ 16, (జనంసాక్షి):** మండలంలోని రాచాలపల్లి పరిధిలోని కాల్య తండాకు చెందిన లక్ష్మణ్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మధురెడ్డి, అఖిల్, శివారెడ్డి, వసీం పాల్గొన్నారు.

## 5 ఎకరాల రైతులకు మాత్రమే భరోసా ఇవ్వాలి

• **మండల బిజెపి అధ్యక్షుడు జి శ్రీనివాస్**



**కృష్ణ, డిసెంబర్ 16, (జనంసాక్షి) :** రైతు భరోసా ఐదు ఎకరాల రైతులకు మాత్రమే ఇవ్వాలని కృష్ణ మండల బిజెపి అధ్యక్షుడు జి. శ్రీనివాసులు ప్రభుత్వానికి ఒక ప్రకటనలో సూచించారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా భూమి ఉన్న ప్రతి రైతుకు కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పింఛన్లు, రైతు భరోసా పథకాలను ఏ ప్రభుత్వం వచ్చిన కొనసాగించాలని అన్నారు. రెండు లక్షలపైన ఉన్న రుణమాఫీ పై అసెంబ్లీ సమావేశాలలో స్పష్టమైన తేదీ ప్రకటించి రైతులకు రుణమాఫీ చేయాలనీ డిమాండ్ చేశారు. రైతు భరోసా మాత్రం సకాలంలో రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని అన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



**రేగోడ్, డిసెంబర్16, (జనంసాక్షి) :** సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని బిఆర్ఎస్ నాయకులు తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్లకుండా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులను సోమవారం నాడు రేగోడ్ పోలీసులు ముందస్తు హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు సుంకే రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పనులు పూర్తిచేసి అభివృద్ధికి పాటుపడి అప్పుల్లో కూరుకుపోయామని తెలిపారు. కావున పెండింగ్లో ఉన్న తమ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు రవీందర్, సర్పంచులు సిద్ధారెడ్డి, గుర్నాథ్ రెడ్డి, నర్సింలు మాజీ ఎంపీటీసీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రమాణ సెక్రటేరియట్ ప్రారంభం





**పటాన్చెరువు, డిసెంబర్16, (జనంసాక్షి):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో సోమవారం ప్రమాణ-2025 సచివాలయాన్ని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు. గీతంలో ప్రతియేటా సాంకేతిక-సాహిత్య-నిర్వహణల మేలుకలయికగా నిర్వహించే మూడు రోజుల పండుగకు సన్నాహకంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక శిక్షణ, ఉపన్యాసాలు, పోటీలతో పాటు ర్యాంప్ వాక్, సింఫోనీ, కన్సర్ట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కార్నివాల్, పలు యాజమాన్య మెళకువలను నేర్పే పోటీల సమాహారంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ప్రమాణ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు మాట్లాడుతూ, నూతన సాంకేతికత మేళవింపుతో కార్యక్రమాలను ఎంపిక చేసి, ఇతర కళాశాలల విద్యార్థులు విరివిగా పాల్గొనేలా వాటిని రూపొందించమని సూచించారు. రోబోటిక్స్, ఈ-యంత్ర, హ్యాకథాన్, డిజైన్ పోటీలతో పాటు ఇతరత్రా కార్యక్రమాలను అత్యాధునిక సాంకేతికతతో ఉండేలా చూడాలన్నారు. ప్రచారం విద్యార్థులను ఆకర్షిస్తుందని ఎక్కువ మంది పాల్గొంటేనే మన ఉత్సవ ప్రతిష్ఠ ఇనుమడిస్తుందని చెప్పారు. గీతం, హైదరాబాద్ లో ఉన్న ఏడు స్కూళ్ల (టెక్నాలజీ, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, హ్యుమానిటీస్, పబ్లిక్ పాలసీ) విద్యార్థులందరూ పెద్దయెత్తున పాల్గొనేలా కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ సూచించారు. గత ఉత్సవాల కంటే ఈ ఏడాది ప్రమాణ-2025 మేటిగా ఉండేలా తీర్చిదిద్దమని ప్రమాణ నిర్వాహకుడు డాక్టర్ పి.త్రినాథరావు సలహా ఇచ్చారు.గీతం బీ-స్కూల్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు తదితరులు ప్రమాణ-2025 కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని, విజయవంతం కావాలని అభిలషించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు : దేవుజ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లేల ఆదిత్య రెడ్డి



**ఖిల్లా గణపురం, 16 డిసెంబర్, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని రోడ్డుమీద తాండ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవుజ నాయక్ అమ్మ బిమిని నాయక్ ఇటీవలే మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న ఏఐసిసి, రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి సోమవరం స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి దేవుజ నయక్ ఇంటి దగ్గరకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి బిమిని నాయక్ చిత్రపటానికి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, డాక్టర్ నరేందర్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం. దేవన్న యాదవ్, మున్నూరు జయకర్, పి. యాదగిరి, అజీమ్, గోవిందు, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమ బద్ధీకరించాలి

- తపస్ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరి నాగార్జున.




**మఖ్తల్ డిసెంబర్ 16 (జనంసాక్షి) :** సమగ్ర శిక్షలో పనిచేస్తున్న దాదాపు 20,000 మంది ఉద్యోగులను క్రమ బద్ధీకరించాలని తెలం గాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరి నాగార్జున అన్నారు. అనంతరం వారు మాట్లా డుతూ నిరంతర పోరాటాల ద్వారానే ఉద్యోగుల యొక్క సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకొని పరిష్కారం చేస్తాయని అన్నారు. ప్రతి ప్రభుత్వం ఉద్యోగు లను ఏమార్చి మాయ చేసి ఎన్నికల ముందు మద్దతు పొంది అధి కారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సమస్యలను విస్మరిస్తు న్నాయని, గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారికి రెగ్యులర్ ఉద్యోగు లకు ఏ విధంగానైతే అన్ని రకాల అలవెన్సులతో కూడిన వేతన స్కేల్ ఇస్తున్నారో అదేవిధంగా వీరికి అందించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వెన్నంటు ఉండి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటం కొనసాగిస్తూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి తో శాసనమండలిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై గళం వినిపించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలం గాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల అధ్యక్ష, కార్య దర్శులు రవీందర్, రాకేష్ కుమార్ కోశాధికారి రవీందర్ రెడ్డి కాంప్లెక్స్ కన్వీనర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోల పై ఉన్న ధ్యాస ప్రోటోకాల్ పై లేదా

- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల విమర్శ.



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 16 (జనంసాక్షి):** గద్వాల పట్టణంలోని రెండవ వార్డు నందు బసవన్న చౌరస్తా అని నామకరణం చేసి ప్రారంభించారు. ఈ విషయంపై స్పందిస్తూ సోమవారము కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ్, ఎంసి నందు, సీనియర్ నాయకులు మాల మహానాడు శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ బసవన్న చౌరస్తా ప్రారంభ శిలాఫలకం పై స్థానిక నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ అధ్యక్షులు మల్లు రవి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా ఇన్చార్జ్ దామోదర రాజనర్సింహా పేర్లు అలాగే ఎమ్మెల్సీలు పేర్లు లేకుండా ఏర్పాటు చూస్తుంటే గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులా..? లేక బిఆర్ఎస్ పార్టీలోనే కొన్నాసాగుతున్నాడ అని గద్వాల ప్రజలకు అనుమానం వస్తుందనీ, పార్టీలు ఏవైనా ప్రోటోకాల్ పాటించడం నేర్చుకుంటే మంచిదని సూచిస్తున్నామని, గద్వాల ఎమ్మెల్యే ఎంపికి ఇంచార్జ్ మంత్రికి ఎమ్మెల్సీలకు, గద్వాల తాలూకా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పి అట్టి శిలాఫలకాని తొలగించి ప్రోటోకాల్‌తో కూడిన శిలాఫలకం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీకు ఈ ఫోటోలపై అంత మోజు ఉంటే మీ ఇంట్లో పెట్టుకొండి అంతేగాని ప్రభుత్వ స్థలాలలో నిర్మించే శిలాఫలకలపై ఇతర ప్రజా ప్రతినిధులను అవమానపరచడం అవివేకమైన చర్య, వెంటనే ప్రస్తుతం ఏర్పాటు చేసిన శిలాఫలకం తొలగించి ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకం ఏర్పాటు చేయని పక్షంలో గద్వాల దళిత సంఘాల ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధమని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 2వ వార్డ్ ఇంచార్జీ బంగి నవీన్, అనంతపురం రాముడు, బీరెల్లీ జయన్న, అనిల్, రాజశేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సిమెంట్, గ్రానైట్, కాగితం పరిశ్రమలను ఏర్పాటు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు



**అచ్చంపేట డిసెంబర్ 16 (జనంసాక్షి):** సీపీఎం జిల్లా 3వ మహాసభలు డిసెంబర్ 14,15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో విజయవంతంగా జరి గాయి. ఈ సంధర్భంగా జిల్లా సమస్యలపై 16 తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ సంద ర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మహాసభ తీర్మానాలను వివరించారు. అచ్చంపేట నాగర్ కర్నూల్ జిల్లా వనపర్తి పైగా వెళ్లే విధంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని వాటిపై భవిష్య త్తులో ఉద్యమ అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఇంజనీ రింగ్ పాలిటెక్నిక్ ఐటిఐ, పీజీ ఏర్పాటు చేయాలి. జిల్లాలో దళిత గిరిజనుల సమస్యలపై కేంద్రీకరించి పని పనిచేస్తాం అడవుల నుండి చెంచు పంటలను తరలింపు పై ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా తరలిస్తే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివాసుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని వారు అన్నారు. అచ్చంపేట కల్వకుర్తి నియోజకవర్గం సాగునీటి సౌకర్యం పై ప్రాజెక్టు నిర్మాణానికి ఉద్య మాలు చేపడతామని వారు అన్నారు. లోటస్ ఫంక్ష న్ హాల్ సిపిఎం పార్టీ అచ్చంపేట నియోజ కవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు దేశాన్ని జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ శంకర్ నాయక్ నాగరాజు నిర్మల సీనియర్ నాయ కులు డి. రాములు శివకుమార్ తదితరులు ఉన్నారు. జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక సిపిఎం నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు నూతన జిల్లా కమిటీ 22 మంది తో మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా మూడవసారి తిరిగి వర్ధం పర్వతాలును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఆర్ శ్రీనివాసులు ఎల్ దేశ నాయక్, గీత బి. ఆంజనేయులు, శ్రీ ఆంజనే యులు జిల్లా కమిటీ సభ్యులు ఎస్ మల్లేష్ ఎం శంకర్ నాయక్ ఏ నిర్మల సి నాగరాజు బాలస్వామి లక్ష్మణ్ అశోక్ పొదిలి రామయ్య దశరథం నరసింహ శివవర్మ ఈశ్వర్ తారా సింగ్ పరశురాములు ఏపీ మల్లయ్య, శ్రీనివాసులు జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- ఎంపీడీవో రహ్మతుద్దీన్



**మాగనూర్, డిసెంబర్ 16, (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మాగనూర్ ఎంపీడీఓ రహ్మతుద్దీన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ యాదవ్ ఇంటి దగ్గర ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ ద్వారా చేస్తున్న సర్వేను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే చేస్తున్న వారికి ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని సూచించారు. ఆయనతో పాటు పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ ఫరీద్ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ స్వామి పల్లకి సేవ

• ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

**ఝరాసంగం, డిసెంబర్ 16, (జనంసాక్షి):** మండల పరిధిలోని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో సోమవారం ఉదయం దత్తాత్రేయ స్వామివారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఉదయం 10:15 నిమిషాలకు ప్రారంభమైన పల్లకి సేవ మధ్యాహ్నం 2 గంటల వరకు శోభాయాత్ర కొనసాగింది. బర్దిపూర్, పరిసరాలకు చెందిన మహిళా భక్తులు నిండు కలశములతో పల్లకి సేవకు స్వాగతం పలికారు. పల్లకి సేవకు దత్తాత్రేయ స్వామి వారికి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భజన సంకీర్తనలు, మంగళ వాయిద్యాల మధ్య సాగిన పల్లకి సేవ కార్యక్రమంలో కర్ణాటక చాంగులేర్‌కు చెందిన





కళాకారులు చేసిన దండకాలు, ఖడ్గాలు, భజన కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆదివారం రాత్రి 12 గంటల వరకు భజన సంకీర్తనలు కొనసాగాయి. కర్ణాటక బీదర్‌కు చెందిన విద్యార్థులు నృత్యాలు భక్తులను మంత్రముగ్ధులు చేశాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్, గ్రామస్తులు బి. కృష్ణ, రమేష్ పాటిల్, కోట శ్రీనివాస్, దత్తు స్వామి, నాగన్న పాటిల్, హరీష్ పటేల్, బోయిని ఎల్లన్న, వడ్ల సంగమేశ్వర్, న్యాల కాంతి దత్తు,వైదిక పాఠశాల విద్యార్థులు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**ఖిల్లా ఘనపురం 16 డిసెంబర్ (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో సి, ఎం, సహాయనిధి చెక్కుల పంపిణీ లో భాగంగా సోమవరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో సి ఎం సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు,చెక్కులు అందుకున్నవారు వినోద్ మామిడిమాడ, జి బాలమ్మ, ఘనపూర్, ఎస్ జ్యోతి, రోడ్డుమీదితండా, సయ్యద్ అహ్మద్, కొత్తపల్లి. శ్రీనివాసులు, కే. బాబు, సోలిపూర్. ఎం. లలిత,డీకే తాండ. వీరందరికీ మొత్తం 2,18000 రూపాయల చెక్కులను అందచేశారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్, వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, ఎం. దేవన్న యాదవ్, కే. బాల్ రెడ్డి, మున్నూరు జయకర్, పి. యాదగిరి, నరేష్ యాదవ్, సయ్యద్ అహ్మద్, అజీమ్, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిరుసనగండ్ల సీతారామ చంద్రస్వామిని దర్శించుకున్న జీయర్ స్వామి

## గోకారంలో కోదాండ రామస్వామి ఆలయానికి భూమి పూజ



**చారకొండ, డిసెంబర్ 16 (జనంసాక్షి):** అపర భద్రాధిగా పేరుగాంచిన సిరుసనగండ్ల సీతారామ చంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస మహోత్స వంలో భాగంగా సోమవారం ఆలయాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ చైర్మన్ రామశర్మతో పాటు అర్చకులు, పూర్వకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ రామశర్మ సీతా రామ చంద్రస్వామి ఆలయ చరిత్రను జీయర్ స్వామికి వివరించారు. అంతక ముందు మండలంలోని గోకారంలో చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు వారి ఆర్థిక సహాకారంతో కోదాండ రామస్వామి ఆలయానికి శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గోకారం ఆలయ కమిటీ అధ్యక్షుడు పగడాల ఆంజనేయులు, వికాస తరంగిణి ప్రతినిధులు శివప్రసాద్, గోపాల్, శ్రీరాం, కల్యాణ్ పాటు ఆలయ అర్చకులు లక్ష్మణ్ శర్మ, మురళీధరశర్మ, కోదాండ శర్మ పాల్గొన్నారు.

# కనుల పండువగా మహా రథోత్సవం

**మల్దకల్, డిసెంబర్16, (జనంసాక్షి):** ఆదిశిలావాసుడి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి మల్దకల్ ఆదిశిలాక్షేత్రానికి భక్తులు పోటెత్తారు. శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడు పురవీధులలో ఊరేగించారు. అంతకుముందు ఆలయ ధర్మకర్త ప్రహ్లాద్ రావు, ఆలయ ఈఓ సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమంలో భాగంగా ఉత్సవ విగ్రహాలను ఉరేగింపు తీసుకవచ్చి రథోత్సవంపై ఉంచి ఆనవాయితీ ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు మధుసూనాచారి,రమేష్ ఆచారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం అర్ద రాత్రి 12.15 గంట ప్రాంతంలో ప్రారంభమైన రథోత్సవం దేవాలయం నుంచి దశిమికట్ట వరకు వైభవంగా కొనసాగింది. తెల్లవారుజామున రథం తిరిగి యాదాస్థానానికి చేరుకున్నది. ఈ రథోత్సవ కార్యక్రమాని తిలకించడానికి ఉమ్మడి పాలమూరు జిల్లాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని,దాసంగాలు సమర్పించి రథోత్సవాన్ని తిలకించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులతో ఆదివారం ఆలయ ప్రాంగణం కిక్కిరి సిపోయింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి నాయకులు మధుసూదన్ రెడ్డి నరేందర్, చంద్రశేఖర్ రెడ్డి, మధు శేషు దాసుల వంశీయులు శశాంక, ధీరేంద్ర, నాగరాజు శర్మ, చంద్రశేఖర రావు, శేషంపల్లి నరసింహులు, పీవీ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



• కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, ప్రతినిధి డిసెంబర్ 16, (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 58 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తన ఛాంబర్‌లోను, సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డిఆర్ఓ పద్మజ రాణి అర్జీలు స్వీకరించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ పూర్‌లో "సమావేశమైన ఇందిరమ్మ గృహ కమిటీ"..!



**న్యాల్ కల్, డిసెంబర్ 16, (జనంసాక్షి) :** అర్హులైన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు సమావేశం అయ్యారు. సోమవారం మండలంలోని గణేష్ పూర్ గ్రామంలో కమిటీ ప్రత్యేకాధికారి ఆయూబ్ ఖాన్ (ఏఈ ఇరిగేషన్), కన్వీనర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, కమిటీ కార్యవర్గం మోహన్ రెడ్డి, మునెప్ప, జాకీర్, లక్ష్మి, ఇందమ్మ, తదితరులు సమావేశమై ఇందిరమ్మ గృహ పథకం లబ్ధిదారుల గుర్తింపు, వివరాల సేకరణ, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కమిటీ కార్యవర్గం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు, మహిళా సంఘాలు, అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులు పాల్గొన్నారు.

## ఈనెల 20న హజ్రత్ సయ్యద్ రుస్తుం అలీషా ఉర్సు



**బిజినేపల్లి, డిసెంబర్ 16,(జనంసాక్షి):** బిజినేపల్లి మండలం వట్టెం గ్రామంలో ఈనెల 20వ తేదీన హజ్రత్ ఖాజా సయ్యద్ మహమ్మద్ రుస్తుం అలీ షా చిస్తి మిర్జాయి ఖలందరి రహ్మతుల్లా అలై ఆరవ ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతులు మహమ్మద్ ఖాజా అమీర్ అలీ చిస్తి మిర్జాయి ఖలందరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వట్టెంలోని తమ నివాసం నుంచి సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు గంధం బయలుదేరి గ్రామపురవీధులకుండా ప్రధాన రహదారి వెంట సాయంత్రం దర్గా వద్దకు చేరుకోవడం జరుగుతుందన్నారు. రాత్రి పది గంటలకు దర్గా వద్ద గంధం సమర్పణ ప్రత్యేక ఫాతిహాలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పీఠాధిపతి తెలిపారు. సజ్జదే నషీన్ హజరత్ కాజా మహమ్మద్ సయ్యద్ అమీరొద్దీన్ చిస్తీ హఫీజ్ ఖారి సయ్యద్ శర్ఫొద్దీన్ చిస్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు. 21వ తేదీన సాయంత్రం 7గంటలకు చీరాగా, నా తీయ కార్యక్రమంతో పాటు మీలాద్ అనంతరం ఖవ్వాలి ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. 22వ తేదీన ఉదయం 8 గంటలకు ఖురాన్ పఠనం ఫాతిహా ఖతం ఖురాన్ అనంతరం ఖవ్వాలి, కార్యక్రమాలతోపాటు తీర్థ ప్రసాద వితరణ తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి మహమ్మద్ ఖాజా అమీర్ అలీ చిస్తి మిర్జాయి ఖలందరి కోరారు.

## ఆర్. కిషోర్‌కి పెళ్లి పత్రిక ఇచ్చి ఆహ్వానించిన ఆసిఫ్ ఉద్దీన్ ఖాన్



**మానవపాడు, డిసెంబర్ 16, (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని ఆర్ కిషోర్ కార్యాలయంలో సోమవారం అలంపూర్ పట్టణానికి చెందిన ఆసిఫ్ ఉద్దీన్ ఖాన్ డిసెంబర్ 27వ తేదీన జరిగే తన వివాహ వేడుకకు హాజరు కావా లని అలంపూర్ పట్టణానికి చెందిన అసిఫ్ ఉద్దీన్ ఖాన్ గౌరవ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రాములు, ఆనంద్, తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయిలో రెండో స్థానం విజేతగా నిలిచిన మల్దకల్ టీం



**మల్దకల్ డిసెంబర్16 (జనంసాక్షి)** గద్వాలలో జరిగిన సిఎం కప్ జిల్లా స్థాయి పోటీలలో మల్దకల్ మండలము వాలీబాల్ బాలికల విభాగంలో జిల్లా స్థాయిలో రెండవ స్థానములో విజేతగా నిలిచిర న్నర్స్ ట్రోఫీని అందుకోవడము జరిగింది. విజేతలను క్రీడాకారులను క్రీడా ఉపాధ్యాయులు సుహాసిని, ఆనంద్, రత్నమాల, రజినీ కాంత్ మొదలగు వారిని మండల విద్యాధికారి సురేష్ ఇతర ప్రధానోపాధ్యాయులు జి నరేష్ నరసింహస్వామి, గౌని మహేష్, బికే రమేష్ అభినందించడం జరిగింది.

## దేవుని సేవలో సేవకులకు సన్మానం



**మల్దకల్ డిసెంబర్16 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స ఓవాలలో భక్తులకు ఎస్ వి ఎస్ మహిళ సభ్యులు దేవుని సేవలో పాల్గొని సేవలందించారు.సోమవారం శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో సేవ చేసిన మహిళలకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు శేష వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ టంగుటూరి శీను, ఎస్వీఎస్ నిర్వాహకుడు నాగరాజు అలియాస్ అభిలాష్, చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## కేతకీ ఆలయ ఈవోగా శివరుద్రప్ప



**ఝరాసంగం, డిసెంబరు 16(జనంసాక్షి):** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ ఈవోగా శివరుద్రప్పను నియమిస్తునట్లు దేవాదాయ ధర్మదాయ శాఖ మంగళవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. గత కొన్ని నెలలుగా ఇంచార్జ్ ఈవోగా బాధ్యతలు చేపట్టిన శశిధర్ గుప్తా తిరిగి బోంతపల్లి ఆలయానికి వెళ్ళనున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు ప్రజల నుండి ఆశేష స్పందన వస్తుంది

- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్



**ఖిల్లా ఘనపురం 16 డిసెంబర్, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే విజయవంతంగా జరుగు తున్నాదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్ సోమవరం ఓ ప్రకటనలో తెలిపారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా ఆధారంగా డిసెంబర్ 7తేదినా ప్రారంభం అయినా ప్పటి నుండి మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయ అధికారులు కార్యదర్శి సిబ్బంది గ్రామాలలో ప్రజల వద్దకే పాలన లాగా అనే విదంగా ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే జరుపుతున్నారు, సర్వే జరుగుతున్న అన్ని గ్రామాలలో అధికా రులకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది, సొంత ఇంటి కల నెరవేరా బోతుంది అని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వ అధికారులు సర్వేలో ప్రజలతో మమేకం అయి ఇళ్లు లేని వారితో కష్ట నష్టాలను అడిగి తెలుసుకుం టున్నారు, అని అర్హులైన లబ్ది దారుల నుండి పూర్తి వివరాలు అడిగి తీసుకుంటు న్నారని ప్రజలకు ప్రభుత్వం పట్ల పూర్తి నమ్మకం విశ్వసం కలిగింది అని గ్రామ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు నిబద్దతో సర్వేలో మమేకం అయ్యారని రవి నాయక్ అన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెఎస్ఆర్



**కోహెడ, డిసెంబర్ 16, (జనంసాక్షి):** కోహెడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముంజ శివసాయి గౌడ్ తాత ముంజ రాజయ్య గౌడ్ మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని ఆయన కుమారులు ముంజ సత్యనారాయణ, వెంకటస్వామి, రమేష్, వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజమాజి సర్పంచ్ ముంజ మంజుల -శ్రీనివాస్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, రాజిరెడ్డి, గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు ఎడమల రాజు రెడ్డి, గొర్ల వెంకటస్వామి యాదవ్, మాజీ అధ్యక్షుడు చిగురు సంజీవరెడ్డి, గ్రామస్తులు ఎడమల రమణ రెడ్డి, మృతుని కుటుంబ సభ్యులు సాయి, పవన్ గౌడ్ తదితరులున్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



**హత్నూర, డిసెంబర్ 16, (జనంసాక్షి) :**మండలంలోని మాధుర గ్రామ శివారులో గల దత్తాచల క్షేత్ర ఆవరణలో సోమవారం వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. 30 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మించేందుకు ముందుకు వచ్చిన దాత శోభా లింగం గౌడ్, తహసీల్దార్ ఫర్హీన్ షేక్, చేతుల మీదుగా భూమి పూజ చేశారు. దత్తాచల క్షేత్రానికి వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం కోసం స్వంత ఖర్చులతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ముందుకొచ్చిన శోభా లింగం గౌడ్ కు ఆలాయాధిపతి సభాపతి శర్మ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వెంకటేశం గుప్త, కొలన్ రవి, నవీన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కొమురెల్లి మల్లన్న మందిరం ద్వితీయ వార్షికోత్సవం

### డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు

**సిర్గాపూర్ డిసెంబర్ 16 (జనంసాక్షి) :** శ్రీశ్రీశ్రీ కొమురెల్లి మల్లన్న ద్వితీయ వార్షికోత్సవ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్ల చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి కి నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, గొల్ల నరసయ్య, రాములు, శంకర్, సాయిలు, విట్టల్, భాషయ్య, మల్లేష్, ఈశ్వర్ గౌడ్, కమ్మరి అశోక్, హనుమయ్య, హనుమాన్లు, రాజా గౌడ్, శివ ప్రకాష్ గౌడ్, సారా అశోక్, గౌస్, నర్సింలు పాల్గొన్నారు.





## సర్కారు బడులను బలోపేతం చేద్దాం

- సర్కారు బడిని కాపాడుకుందాం
- చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య
- ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్
- హై స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు



**చేర్యాల, డిసెంబర్ 16, (జనంసాక్షి) :** సర్కారు బడులను బలోపేతం చేద్దామని, సర్కారు బడిని కాపాడుకుందామని చేర్యాల మండల కేంద్రంలో గణిత దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, హై స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. సర్కారు బడులను బలోపేతం చేసే ఉద్దేశంలో భాగంగా విద్యార్థుల్లో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలు, నైపుణ్యం, సృజనాత్మకతను వెలికి తీసి సర్కారు బడులను బలోపేతం చేసి సర్కారు బడులను కాపాడుకోవాలని అన్నారు. అందులో భాగంగా ముస్త్యాల్లోని మోడల్ స్కూల్లో 19, 20 తేదీలలో ఉదయం 9:30 గంటలకు ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది ప్రతి ప్రైమర్ స్కూల్ నుంచి 5వ తరగతి విద్యార్థులను పాఠశాలకు ఇద్దరు చొప్పున పంపించాలని, హై స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలను 20వ తేదీ ఉదయం 9:30 గంటలకు ప్రతి హై స్కూల్ నుంచి 9వ తరగతి నుంచి ఇద్దరు విద్యార్థులు పదవ తరగతి నుండి ఇద్దరు విద్యార్థులు చొప్పున ప్రతి హై స్కూల్ నుంచి నలుగురు విద్యార్థులు పోటీలో పాల్గొనాలని అన్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపి విద్యార్థులు పాల్గొనేలా శ్రద్ధ చూపాలని అన్నారు.

# అత్యంత వైభవోపేతంగా ఆరంభమైన ధనుర్మాస గోదాశ్రీ వ్రతం



చేర్యాల, డిసెంబర్ 16, (జనంసాక్షి) : భక్తి పూజలే కాదు ప్రేమ సేవలతో కూడా భగవంతుడిని ప్రసన్నం చేసుకో వచ్చని మానవతా విలువలను చాటినదే ధనుర్మాస వ్రతం అని ఆచరించి చూపిన ఆండాళ్ తల్లి ఈ సమాజానికి ఆదర్శమని కుల మత వర్గాలకు అతీతంగా నిస్వార్థమైన ప్రేమతో దేవుని పొందవచ్చని అందుకే సనాతన భారతీయతలో ఈ శ్రీవ్రతానికి అత్యున్నత స్థానం ఉందని మాసానాం మార్గ శీర్ష నామ్ అని సాక్షాత్ శ్రీమన్నారాయణుడే తెలు పాడని భగవత్ తత్వం అందరికీ అందచేయడమే ఈ వ్రతం పరమార్థం అని, భగవన్నామ స్మరణ స్నానంతోనే నేటి సమాజానికి శక్తి ముక్తి అని ప్రధాన అర్చకులు శేశా చార్యులు, రాజు స్వామీ అన్నారు. ధనుర్మాసం మార్గళి పూజలను చేర్యాల మున్సిపల్ చైర్మన్ స్వరూపరాణి శ్రీధర్ రెడ్డి, ప్రభాత వేళ శాస్త్రోక్తంగా లాంఛనంగా ప్రారంభించగా చేర్యాల దాత కల్వకోట రాజేశ్వర్ రావు వికా శతరంగని బాధ్యులు సరోజని వేణు గోపాలాచారి గోదా కేతనం కు కొబ్బరికాయ కొట్టి ధ్వజస్తంభ ఎత్తులో ఆవిష్కరించి జెండా హారతితో వేదోక్తంగా ప్రారంభించారు. నెలరోజులు ప్రతి ఉదయం 5.30 గంటలకు నిత్య పూజలు ఉంటాయని, జనవరి 10 ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనంకు భక్తులు స్వామిని సేవించుకుని తరించాలని అర్చకులు అన్నారు. కార్యక్రమంలో హరిత, పద్మ, సనీత, స్వరూప, యశోద, వెంకట్రాం, అన్నపూర్ణ, లక్ష్మి, గాయత్రి, సరస్వతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



కంగ్టి, డిసెంబర్ 16, (జనంసాక్షి) : నారాయణఖేడ్ పట్టణంలో కరసగుత్తి రహదారి నుండి కంగ్టి రహదారి వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ పట్టణంలోని కాశీనాథ్ మందిరం వెనుక నుండి మూడు కిలోమీటర్ల మేరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నా యన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల నారాయణఖేడ్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుందని, అంతే కాకుండా కంగ్టి నుండి బీదర్ వెళ్లే వాహనదారులకు సౌకర్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేష్, మాజీ ఎంపీటీసీలు రామకృష్ణ, పండరీ రెడ్డి, స్థానికులు రాములు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 19 న కబడ్డీ జూనియర్స్ బాల, బాలిక జట్లు ఎంపిక

• కార్యనిర్వహణ అధికారి మండ్ల కురుమయ్య



వీపనగండ్ల డిసెంబర్ 17 (జనంసాక్షి) : వనపర్తి జిల్లా పరిధిలోని అన్ని గ్రామాల 20 సంవత్సరాల లోపు బాల బాలికల కబడ్డీ ఎంపిక ప్రక్రియ ఈనెల 19 వ తారీఖున జిల్లా కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియమ నిబంధనలు ప్రకారం బాల బాలికల వయసు 20 సంవత్సరం లోపు ఉండాలని జనవరి 12, 2005 సంవత్సరం తర్వాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. బాలికలు 65 కేజీలు, బాలురు 70 కేజీల బరువు కలిగి ఉండాలని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 22 వ తారీఖున బాలికల జట్టుకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో, ఈనెల 25 వ తారీఖు బాలుర జట్టుకు జనగామ జిల్లాలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 8500165900 చరవాణి ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. వనపర్తి జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.రాము ను సంప్రదించాలని తెలిపారు. 20 సంవత్సర లోపు బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడానికి ప్రయత్నం చేయాలని వారు కోరారు.

## చేర్యాలలో మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



• అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డగింత

చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 16 : అప్పులు చేసి గ్రామాల అభివృద్ధి చేసినా పెండింగ్ బిల్లులు రాక ఇప్పటికే చాలామంది సర్పంచులు మరణించారని చేర్యాల మండల సర్పంచ్ ల ఫోరం తాజా మాజీ అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా చేర్యాలలో పలు గ్రామాల సర్పంచ్ లను తెల్లవారుజామున పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన సందర్భంగా కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకుంటోందని, కానీ తమ బిల్లులు చెల్లించకపోవడం బాధాకరన్నారు. అసెంబ్లీ ముగిసేలోపు పెండింగ్లో ఉన్న రూ.500 కోట్లు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో దినేష్ తివారి, సొంటి రెక్కల భిక్షపతి, కొండపాక భిక్షపతి, ఎస్.కే ఫకీర్ ఉన్నారు.

## చుంచనకోట గ్రామంలో ట్రాక్టర్ బ్యాటరీల దొంగతనం



చేర్యాల, డిసెంబర్ 16, (జనంసాక్షి) : చేర్యాల మండలం చుంచన కోట గ్రామంలో ఆదివారం రాత్రి సమయంలో గుర్తుతెలియ వ్యక్తులు ఇంటి వద్ద ఉన్న నాలుగు ట్రాక్టర్ల బ్యాటరీలు దొంగలించినట్లు బాధితులు పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలు సరిగా పని చేయకపోవడంతోనే వరస దొంగతనాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు



నర్సాపూర్, డిసెంబర్16, (జనంసాక్షి) : నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గ్రామంలోని శ్రీజల హనుమాన్ దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముదులతో శబరిమలై యాత్రకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ గురు స్వామి అశోక్ గౌడ్, గురు స్వాములు రాములు, నాగరాజ్, శ్రీను, అశోక్ స్వాములతో పాటు అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

నర్సాపూర్, డిసెంబర్16, (జనంసాక్షి): నర్సాపూర్ లోని రైతు వేదిక భవన్ లో మంగళవారం ఉదయం 10 గంటలకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి దీపిక తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యసంగి పంటల్లో సస్య సంరక్షణ చర్యలు, నేషనల్ పేస్ట్ సర్వే లైన్స్ సిస్టమ్ మొబైల్ యాప్స్ శిక్షణ పై రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు వివరించనున్నారని ఆమె తెలిపారు, రైతులు సమయానికి హాజరై శాస్త్రవేత్తల సూచనలు, అనుమానాలను నివృత్తి చేసుకోవరని ఆమె సూచించారు,

## జడ్చర్ల పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన ఐ.జి సత్యనారాయణ



మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి): మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా సోమవారం మల్టీ జోన్ -2 ఐ.జి సత్యనారాయణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదు దారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్ నందు అధిక కేసులు నమోదు అవుతున్నాయని, సిబ్బంది ఆస్తి సంబంధిత నేరాలు, శారీరక నేరాలలో పాల్గొన్న నేరస్తులపై హిస్టరీ షీట్స్ తెరిచి వారిపై నిఘా ఉంచాలని నిర్దేశించారు. పరిశోధనలో ఉన్న సీడీ ఫైల్లు, పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పరిశీలించారు. జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు జాతీయ రహదారులు (ఎన్ హెచ్-44, ఎన్ హెచ్-167) ఉన్నందున యాక్సిడెంట్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.జానకి, డి.ఎస్పి వెంకటేశ్వర్లు, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. ప్రభుత్వ డైట్ కళాశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని సందర్శించి, పరీక్ష నిర్వహణ తీరును కలెక్టర్ తనిఖీ చేశారు. అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం లో మౌలిక సదుపాయాలతో పాటు వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు.

# సి.ఎం.కప్ జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

- రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా పేరు నిలపాలి
- చదువుతో పాటు క్రీడలలో పాల్గొనాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి






**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిఎంకప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణం లోని స్టేడియం గ్రౌండ్ లో సి.ఎం.కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో పాల్గొనాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు సంపూర్ణ వ్యక్తిత్వానికి దోహదం చేస్తాయని అన్నారు. సి.ఎం.కప్ జిల్లా స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ నెల19 వరకు జిల్లా స్థాయి పోటీలు, ఎంపిక నిర్వహిస్తున్నట్లు, ఈ నెల 20 న ఉమ్మడి జిల్లా కు సంబంధించి హ్యాండ్ బాల్, వాలీ బాల్ పోటీలు మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ, నెట్ బాల్ పోటీలను జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ 36 క్రీడల్లో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించేందుకు, వారి ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని అన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ క్రీడా పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మొదటి రోజు కబడ్డీ, ఖోఖో, నెట్ బాల్, బేస్ బాల్, సాఫ్ట్ బాల్, కిక్ బాక్సింగ్, బాక్సెట్ బాల్ 8 క్రీడలలో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, ఎస్.జి.ఎఫ్.కార్యదర్శి శాంతా బాయి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కురుమూర్తి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జాకీర్, నెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విక్రమ్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఖాజా, పి ఈ టి ఏ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా మైనార్టీలకు ఉచిత కుట్టు మిషను పథకం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం కింద తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నేరుగా లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు పదఃకాన్ని ప్రకటించిందనీ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.ఏ.రషీద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో శిక్షణ పూర్తి చేసిన పేద నిరుద్యోగులైన అర్హులైన, ట్రెండ్ అయిన మైనారిటీ మహిళలకు ఇంద్రమ్మ మహిళా శక్తి పథకం కింద ఉచిత గృహ కుట్టు మిషన్లను అందజేస్తోందన్నారు. టిజిఎంఎఫ్‌సి, ప్రభుత్వ సంస్థ టైలరింగ్ కోర్సులో వారి నైపుణ్యాలను సాధికా రత,స్వయం ప్రతిపత్తిని పెంచుకునే ఉద్దేశ్యంతో స్థిరమైన. మైనారిటీ మహిళలు దరఖాస్తు దారులు తమ దరఖాస్తు ఫారమ్‌లను వెబ్ పోర్టల్ ద్వారా సమర్పించాలనీ తెలిపారు. tgobmms.cgg.gov.in దరఖాస్తుల రిజి స్ట్రేషన్‌లు 16 నుంచి 30 తేదీ వరకు అర్హత ప్రమాణాల ప్రకారం ఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా మైనార్టీల సంక్షేమ కార్యాలయం, కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో సంప్రదించాలని తెలిపారు.

## గ్రూప్ 2 పరీక్ష ఏర్పాట్లను పరిశీలించిన సత్యనారాయణ, డి. జానకి




**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ మహిళా కళాశాలలోని గ్రూప్ 2 పరీక్షా కేంద్రంలో పోలీసు భద్రత ఏర్పాట్లను సోమవారం మల్టీజోన్ ఎఎ ఐజి సత్యనారాయణ, జిల్లా ఎస్పీ డి జానకి లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో ఎస్పీ డి.జానకి ఆధ్వర్యంలో 54 పరీక్షా కేంద్రాల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘాను మరింత పటిష్టంగా కొనసాగిస్తున్నారన్నారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కి పాల్పడకుండా డిఎఫ్ఎండిలతో చెక్ చేసి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లను పరీక్ష హాల్ లోకి అనుమతించకుండా పటిష్టమయిన ఏర్పాట్లు చేయడం జరిగినదన్నారు. మహిళా అభ్యర్థులకి మహిళా పోలీసు సిబ్బందితో చెక్ చేయించడం జరిగిందని, మల్టీ జోన్ ఎఎ క్రింద మొత్తం 9 జిల్లాల ఎస్పీలు నిన్నటి నుండి ఇప్పటి వరకు పూర్తి స్తాయి నిఘా పెట్టి విజయవంతంగా గ్రూప్ 2 పరీక్షలు జరుపుటకు కృషి చేస్తున్నారన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత పరీక్ష సామాగ్రిని తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్ ఆదేశాల మేరకు ప్రాపర్ బందోబస్తుతో హైదరాబాద్ కు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు సురేష్ కుమార్, డిఎస్పి వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు



- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ .

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 16 (జనంసాక్షి):** వనపర్తి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తెలిపారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల్లో రెండవ రోజు సోమవారం ఉదయం పెపర్ 3, మధ్యాహ్నం పేపర్ 4 నిర్వహించగా పరీక్షలు పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసి నట్లు తెలిపారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి . వెంకటేశ్వర్లు ఉదయం వనపర్తి పట్టణంలోని చాణక్య హైస్కూల్ సెంటర్ కోడ్ 4109, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సెంటర్ కోడ్ నెంబర్ 4110 ను సందర్శించి పరిశీలించగా మధ్యాహ్నం పరీక్షలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ కొత్తకోట మున్సిపాలిటీలోని ఉషోదయ టాలెంట్ స్కూల్ లో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షలను పరిశీలించారు. 4240 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఉదయం 50.52 హాజరు శాతం నమోదు అయినట్లు తెలిపారు.మధ్యాహ్నం జరిగిన నాల్గవ పేపరుకు 4288 మంది అభ్యర్థులు హాజరు కాగా 4281 మంది అభ్యర్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. రెండు రోజుల పాటు జిల్లాలో నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు





- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు.

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 16, (జనంసాక్షి) :** ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద పట్టిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు.రెండు రోజుల పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షల ను జిల్లాలో 25 పరీక్ష కేంద్రాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి అని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలియజేసారు. రెండవ రోజు గ్రూప్-2 పరీక్షల సందర్బంగా జిల్లా ఎస్పీ సోమవారం జిల్లా కేంద్రం లోని ఎం ఏ ఎల్ డి కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తద్వార రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి అని అన్నారు. జిల్లా లోని 25 పరీక్ష కేంద్రాల్లో 8722 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 49.48 శాతం మంది హాజరయ్యారనీ, రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 48.06 శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా చక్కగా సహకరించారని అన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా చూసిన నోడల్ ఆఫీసర్, జిల్లా అదనపు ఎస్పీ, డి.ఎస్.పి, సిఐలు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కనుల పండుగగా అంజన్న పాల ఉట్లు

**మఖ్తల్ డిసెంబర్ 16 (జనంసాక్షి) :**మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పాలవుట్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తుల కోలాటం, అడుగుల భజనల మధ్య మఖ్తల్ పట్టణంలో పల్లకిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. స్వామి వారికి పాలఉట్లు కోట్టె కార్యక్రమానికి యువకులు పోటీపడ్డారు. యువకులు పోటీపడి పాలవుట్లను కొట్టారు. ఈ కార్యక్రమానికి భక్తులు చుట్టూ పక్కల గ్రామాలతో పాటు, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మఖ్తల్ సీఐ చంద్రశేఖర్, యస్ ఐ భాగ్య లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం, వారి భవిష్యత్తు కోసం ఎంతో వెచ్చిస్తోందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచిన నేపథ్యంలో శనివారం మర్రికుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొత్త కామన్ డైట్ మెనూ చార్ట్ ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం కొత్త డైట్ మెనూ ప్రారంభించిందని చెప్పారు. ఈ కొత్త డైట్ మెనూ ద్వారా విద్యార్థులకు చక్కటి ఆహారం లభించనుందని చెప్పారు. ప్రభుత్వ వసతి



గృహాల్లో చదువుకునే విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, దాదాపు 200 శాతం కాస్మటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ రెసిడెన్షియల్ స్కూల్ లేదా కాలేజీ అనే కాన్సెప్ట్ లేదని, కేవలం మన రాష్ట్రంలో మాత్రమే ఇంత గొప్ప కాన్సెప్ట్ ఉందని అన్నారు. కాబట్టి విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాల్ని,ఈ సదుపాయాలను చక్కగా వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జరగబోయే ఇంటర్ బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను హైదరాబాద్ లోని ఐఐటీ లేదా ఉస్మానియా యూనివర్సిటీల సందర్శనకు తీసుకువెళ్తానని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ద్వారా బయటనుంచి ఎలాంటి ఆహార పదార్థాలను తెప్పించుకోవద్దని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఆటలాడిన తర్వాత పరిశుభ్రతను పాటించాలని, తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని చెప్పారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో మెస్ కమిటీ ఉందా అని అడిగారు. తప్పనిసరిగా మెస్ కమిటీ ఉండాలని విద్యార్థులు తమకు వచ్చే ఆహార పదార్థాలు వాటి సామాగ్రిపై పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఖగవాన్, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ సరస్వతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దీక్షతో శబరిమలైకి బయల్దేరిన స్వాములు




**పెబ్బేరు, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** పెబ్బేరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 138 మంది అయ్యప్ప స్వాములు 41 రోజు మండల కాలం పాటు దీక్ష పూర్తి చేసుకుని సోమవారం శబరిమలై యాత్ర కు ఇరుముడితో బయలుదేరారు. ఈ ఇరుముడి కార్యక్రమానికి 4వేల పై చిలుకు భక్తులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలు కఠోరమైన దీక్ష, ప్రతినిత్యం పూజలు, పరిశుద్ధమైన మనసు భక్తి కలిగిన స్వాములు అయ్యప్ప స్వామి ఆలయానికి పరిమితమయ్యారు. ఇరుముడి కార్యక్రమాన్ని చూడడానికి వరమనే భావించాలి.

# సితార ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**పెబ్బేరు డిసెంబర్ 16 (జనం సాక్షి) :** తిరుమల కలియుగ దైవం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వైభవం కలిగిన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు. సితార టైలర్ ముద్రిచిన నూతన సంవత్సర క్యాలెండరును శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవస్థానం నందు ఇరుముడి కార్యక్రమం సందర్భాన గురు స్వాములచే ఆవిష్కరించినట్లు శ్రీవారి సేవకులు సితార వెంకటేశ్వర్లు తెలిపారు..ఇట్టి కార్యక్రమంలో గురుస్వాములు వడ్డే ఈశ్వర్ స్వామి,వెల్డింగ్ స్వామి, నాగిరెడ్డి స్వామి, గౌనివేమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాట్ ధ్రువపత్రాలు పోయాయి



**మానవపాడు,డిసెంబర్ 16 (జనం సాక్షి ) :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం పరిధిలోని..మానవపాడు మండలం పెద్దపోతులపాడు గ్రామానికి చెందిన రంజాబి భర్త పీ. సర్దార్ మియ్యకి సంబంధించిన ప్లాట్ డాక్యుమెంట్ ఓర్జినల్ కాగితాలు డాక్యుమెంట్ 804/1985 తేదీ 1-02-1985 దస్తావేజు నెంబర్ 52/2022 తేదీ 7-01-2022 ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎక్కడో పడిపోయినాయి అని ప్లాట్ డాక్యుమెంట్ దొరికిన వారు ఇచ్చినట్లయితే వారికి నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. కావున ఎవరికైనా ప్లాట్ కు సంబంధించిన డాక్యుమెంట్లు దొరికితే మంచి మనసున్న మానవత్వంతో పోగొట్టుకున్న కుటుంబ సభ్యులకు ఇచ్చి నగదు పారితోషకమును స్వీకరించగలరనీ ఇట్టి విషయమును అందరికీ తెలియజేస్తారని జనం సాక్షి దినపత్రికకు తెలియజేస్తూ.. ఎవరికైనా ఈ డాక్యుమెంట్స్ దొరికిన యెడల రంజాబి ఫోన్ నెంబర్ 78 933 59573 ను ఒక ప్రకటనలో సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

# నర్సాపూర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నర్సాపూర్, డిసెంబర్ 16 (జనంసాక్షి) :** నర్సాపూర్ పట్టణంలోని చైతన్య భారతి విద్యాలయం కు చెందిన 2003-2004 సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు మల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రమోహన్, శివరాజ్, పృథ్వీరాజ్, నాందేవ్ లను ఘనంగా సన్మానించి అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.



# 'పాయల్'కే తెలంగాణ బీజేపీ పగ్గాలు..!?

**హైదరాబాద్(జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లాకు చేరిన నేత, బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కే రాష్ట్ర అధ్యక్ష పదవి రానుందని విశేషంగా తెలుస్తుంది. ఆయనకే ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధిష్టానం ముందు ప్రతిపాదన పెట్టినట్టు ఢిల్లీ వర్గాల సమాచారం. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన పాయల్ శంకరుకే అవకాశం ఇస్తే బాగుంటుందని బలంగా తన వాదన వినిపించినట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నాయి. శంకర్ కూడా బీసీ సామాజిక వర్గానికే చెందినవారని, అందుకే ఆయన ప్రతిపాదిస్తున్నట్టు భోగట్టా. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు నేతలు బిజెపి అధ్యక్షుడి రేసులో ఉండటం, తాజాగా పాయల్ శంకర్ పేరు తెరపైకి రావడంపై రాష్ట్రంలో బిజెపి రాజకీయాలు చాలా ఆసక్తికరంగా మారాయి.




# వి సెల్ ఓవర్ కం సంస్థ నిరుపేదలకు అండ

## ట్రస్ట్ సేవా కార్యదర్శి బి.అపర్ణ

**వీపనగండ్ల (జనం సాక్షి) :** వీపనగండ్ల గ్రామానికి చెందిన అశోక్, అన్నపూర్ణ దంపతుల కుమారుడు లోక్ చంద్ వయసు 7 సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని మండల ఇన్స్పెక్టర్ కే.రాణి ద్వారా తెలుసుకొని బాలుని ఆరోగ్య చికిత్స కోసం వి సెల్ ఓవర్ కం అనే సేవా సంస్థ ద్వారా కార్యదర్శి బి.అపర్ణ, ఎస్పీ రావుల గిరిధర్ 25 వేల రూపాయల ఆర్థిక సహాయం తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్, సంస్థ కార్యదర్శి బి అపర్ణ మాట్లాడుతూ... ట్రస్టు ద్వారా ప్రతి నెల ఒక కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి నిరుపేదలకు స్వచ్ఛందంగా సహాయం చేయాలని వారు పిలుపునిచ్చారు. ట్రస్టు ద్వారా నిరుపేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, వీపనగండ్ల మండల ఎస్సై కే రాణి,ఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తమ కుమారుడి ఆరోగ్య చికిత్స కోసం సహాయం అందించిన ఎస్పీ గిరిధర్, సేవా సంస్థ కార్యదర్శి బి అపర్ణ ,కె రాణి లకు కృతజ్ఞతలు తెలిపారు.